దిన పత్రిక తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
బుధవారం , 25 - 3 -2026

## పెబ్బేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి ఉపన్యాసం పోటీలు




**తొలి సమయం పెబ్బేరు మార్చి 24**

పెబ్బేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత యువజన క్రీడా సర్వీసులు వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరై ఉపన్యసించడం జరిగినది, ఈ పోటీలలో మొదటి ఐదు స్థానాలలో నిలిచిన విద్యార్థులు మార్చి 27, 28 న హైదరాబాద్ లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడ్డారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ వెంకట ప్రసాద్ గారు, యువజన క్రీడా సర్వీసులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీ కోటా నాయక్ గారు, పెబ్బేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విజయ వర్ధన్ రెడ్డి గారు పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది డా. బి. నరసయ్య, ఎండి. మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీల ప్రజా వేదిక





**గోకవరం, మార్చి 24 తొలి సమయం**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో గోకవరం మండలంలో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబందించి చేపట్టిన పనులపై మంగళవారం గోకవరం ఎంపిడివో కార్యాలయం నందు 18 వ సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో 14 గ్రామపంచాయితీలలో జరిగిన పనులకు సామాజిక తనిఖీ డ్వామా పిడి ఎ. నాగమహేశ్వరరావు, ఎపిడి రాంప్రసాద్, జిల్లా విజిలెన్స్ అధికారిణి పి. రత్నకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో 894 పనులకు గాను 15.77 కోట్లు, పంచాయితీరాజ్ మెటీరియల్ పనులు 124 పనులకు గాను 9.28 కోట్లు, ఫారెస్టు 8 పనులకు గాను 11.35 లక్షలు పనులు నిర్వహించినట్లు తెలిపారు. 01.04.2024 నుండి 31.03. 2025 వరకు ఉపాధి హామి మరియు పంచాయితీరాజ్ మెటీరియల్ పనులలో 1,03,507/- (ఒక లక్ష మూడు వేల ఐదు వందల ఏడు రూపాయలు) రికవరికి ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యం. గోవిందు, ఎఒ శ్రీనివాసరావు, ఎపిఒ పి.యస్.అప్పలరాజు, యస్.ఆర్.పి కె. వెంకటరమణ, మండల ఇంజనీరింగ్ అధికారులు సామాజిక తనిఖీ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు..

# నూతన రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన

**- ఆయిల్ పామ్ & ఉద్యాన పంటల సాగు లాభదాయకం పంట మార్పిడితో అధిక ఆదాయం**

**తొలి సమయం మహబూబాబాద్, మార్చి24:.**

మంగళవారం మహబూబాబాద్ రైతు వేదికలో ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటల సాగు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, కూరగాయలు, పండ్లు, పూలు, మల్బరీ మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు, పుట్టగొడుగులు, తేనెటీగల పెంపకం మరియు రాయితీల పై రైతులకు అవగాహన చేసి వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పలు రకాల సాంకేతిక, యాజమాన్య పద్ధతులు తెలిపారు. పథకాలు మరియు రాయితీ వివరాలుపథకం పేరు యూనిట్ రాయితీ రూ.
ఆయిల్ పామ్ పథకం ఆయిల్ పామ్ విస్తరణ
- మొక్కలకు ఎకరం 11,600/-మొందటి సంవత్సరం ఆయిల్ పామ్ తోటల నిర్వహణ మరియు అంతర పంటల సాగు
4,200/-రెండవ సంవత్సరం ఆయిల్ పామ్ తోటల నిర్వహణ మరియు అంతర పంటల సాగు
4,200/-మూడవ సంవత్సరం ఆయిల్ పామ్ తోటల నిర్వహణ మరియు అంతర పంటల సాగు
4,200/-నాలుగవ సంవత్సరం ఆయిల్ పామ్ తోటల నిర్వహణ మరియు అంతర పంటల సాగు
4,200/-బిందు సేద్యం
22,518/-మొత్తం రాయితీ
50,918/-సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ -
పండ్ల తోటల విస్తరణ ఎకరం మామిడి
19,200/-బొప్పాయి
7,200/-నిమ్మ



19,200/-జామ 19,200/-డ్రాగన్ ఫ్రూట్
64,800/-అవకాడో 12,000/-
హైబ్రిడ్ కూరగాయలు 9,600/-పూలు
ఎకరం 8,000/-కోకో 4,800/-
మామిడి తోటల పునఃరుద్ధరణ
9,600/-రాష్ట్రీయ కృషి వికాస యోజన - ఆర్ కే వి వై
శాశ్వత పందిర్ల నిర్మాణం అర ఎకరం
50,000/- పట్టు పరిశ్రమ మల్బరీ సాగు - షెడ్ నిర్మాణంతో కలిపి రెండు ఎకరాలు
5,00,000/- మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి.బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులతో పాటు జిల్లా ఉద్యాన & పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న, వ్యవసాయ సహాయ సంచాలకులు ఆజ్మీర శ్రీనివాస్, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డా. ప్రీతం గౌడ, ప్రొఫెసర్ నాగ హర్ష, మండల వ్యవసాయ అధికారి తిరుపతి రెడ్డి, సమస్త వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు పాల్గొన్నారు

# లక్షలాది మందిని బలితీసుకుంటున్న ప్రాణాంతక వ్యాధి టీబీ...

**దేశంలో ఆర్థిక సామాజికి అవాంచనీయ పరిణామాలకు దారితీస్తోంది.**

**టీబీ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్**



**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ మర్చి24:**

ప్రతి ఏటా లక్షలాది మందిని బలి తీసుకుంటున్న ప్రాణాంతక వ్యాధి టీవీ అని జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అర్జున్ అధ్యక్షతన జరిగిన ప్రపంచ టీబీ దినోత్సవ కార్యక్రమం లో డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతక అంటు వ్యాధి అయిన క్షయవ్యాధి (టీబీ )ని అంతం చేయాల్సిన ఆవశ్యకతను వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉన్నది అన్నారు ప్రతి సంవత్సరం మార్చి 24ని ప్రపంచ టిబి దినోత్సవంగా పాటిస్తామన్నారు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని నాశనం చేస్తూనే ఉందని, ఇది తీవ్రమైన ఆరోగ్య, సామాజిక మరియు ఆర్థిక పరిణామాలను కలిగిస్తోందని అన్నారు 2026 సంవత్సరానికి గాను అవును! మనం క్షయను అంతం చేయగలం! (! !) అనే నినాదంతో ప్రపంచ దేశాలు ముందుకు సాగుతున్నామ ని అన్నారు మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ అర్జున్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో జిల్లా టీ. బి. ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ ఒక పేరుకొన్నారు. ఔషధ-నిరోధక టిబి పెరుగుతున్న ముప్పును ఎదుర్కోవడంతో సహా టిబి ని అంతం చేయడానికి స్థానిక, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో కొనసాగుతున్న ప్రయత్నాలను ప్రతిబింబించడానికి మరియు బలమైన నిబద్ధతను ప్రోత్సహించడానికి అవకాశాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. టిబి అనేది ప్రధానంగా మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ వల్ల కలిగే అంటువ్యాధి అన్నారు గాలి ద్వారా వచ్చే వ్యాధని, ఇది తరచుగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని, ఊపిరితిత్తుల ఊపిరితిత్తుల టిబి ఉన్నవారు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు లేదా ఉమ్మివేసినప్పుడు టిబి గాలి ద్వారా వ్యాపిస్తుందని. ఒక వ్యక్తి వ్యాధి బారిన పడటానికి కొన్ని సూక్ష్మక్రిములను మాత్రమే పీల్చిన కూడా వ్యాధి నిరోధక శక్తి తక్కువగా వున్న వారికి వ్యాపిస్తుందని తెలిపారు. అంతే కాకుండా నిక్షయ్ పోషన్ యోజన కార్యక్రమము ద్వారా టిబి వ్యాధి గ్రస్తులకు చికిత్స పూర్తి అయ్యే వరకు ప్రతినెల 1000 రూపాయలను బలవర్ధక ఆహారం తీసుకోవడానికి ఇవ్వడం జరుగుతుందని పేరుకొన్నారు. టీ బి వ్యాధి నిర్మూలన ప్రయత్నాలను వేగవంతం చేయడానికి, భారత ప్రభుత్వం క్రియాశీల కేసుల గుర్తింపు, ముందస్తు నిర్ధారణ, నివారణ చర్యలపై దృష్టి సారించే 100 రోజుల ప్రచార కార్యక్రమమైన టీబీ ముక్త్ భారత్ అభియాన్ (టీబీఎంబీఏ )ను ప్రారంభించింది.అన్నారు ఏ ఐ -ఆధారిత మ్యాపింగ్ ప్రకారం, సమన్వయంతో కూడిన విస్తృత ప్రచారం, పటిష్టమైన రోగ నిర్ధారణ, సామాజిక భాగస్వామ్యం ద్వారా సంపూర్ణ స్క్రీనింగ్ కోసం జిల్లాలోని 69 అధిక ప్రమాదం ఉన్న గ్రామాలు వార్డులను గుర్తించడం జరిగిందని, గుర్తించిన ప్రాంతాలలో 14 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులందరికీ స్క్రీనింగ్ ద్వారా లక్షిత క్రియాశీల కేసులను కనుగొనడం. ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరాల నిర్వహణ, డిజిటల్ ఎక్స్-రే, ఏఐ మద్దతుతో మొబైల్ మెడికల్ యూనిట్లు/నిక్షయ్ వాహనాలను మోహరించడం. మురికివాడలు, వలసదారుల సమూహాలు, నిర్మాణ స్థలాలు, పారిశ్రామిక ప్రాంతాలు, జైళ్లు, హాస్టళ్లు, ఆశ్రయాలు వంటి సామూహిక ప్రదేశాలలో స్క్రీనింగ్. పరీక్ష, పోర్టబుల్ డిజిటల్ ఎక్స్-రే, నిక్షయ్ ద్వారా మెరుగైన రవాణా, రిపోర్టింగ్ ద్వారా




రోగ నిర్ధారణను బలోపేతం చేయడం, క్షయ నివారణ చికిత్స అందించడం, నిక్షయ పోషణ యోజన కింద పోషకాహార మద్దతు, నిక్షయ మిత్ర ద్వారా సామాజిక మద్దతు కల్పించాలని, దీనికొరకై పంచాయతీ రాజ్ సంస్థలు, పట్టణ కేంద్ర ప్రభుత్వ సంస్థలు, స్వయం సహాయక బృందాలు భాగస్వామ్యం తో అవగాహన కార్యక్రమాలను సమాజం లోనికి తీసుకెళ్ల వల్సిన అవ్యశ్యకత ఎంతో వుంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ గోవర్ధన్, టి.బి ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, శ్రీనివాస్, అక్బర్, భాస్కర్, సందీప్, రాకేశ్, శ్రీదర్, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.